వార్షిక పరీక్షలకు పిల్లలపై ప్రత్యేక దృష్టిపెట్టి చదివించాలి

ఉత్తరం ద్వారా తల్లిదండ్రులకు సూచనలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

మార్చిలో జరిగే పదో తరగతి వార్షిక పరీక్షలకు పిల్లలను ప్రత్యేక దృష్టిపెట్టి చదివించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సూచించారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఉత్తరం రాశారు. ఉజ్వల భవిష్యత్ ఉత్తమ ప్రతిభ పదో తరగతి నుంచే ప్రారంభం అవుతుందన్నారు. అన్నిటింటిలో ఆదర్శంగాఉన్న సిద్దిపేట పదిలో ఫస్ట్ రావాలని.. అందులో మీ బిడ్డ ఉత్తమ ఫలితం సాధించాలని ఉత్తరంలో పేర్కొన్నారు. విందులు, వినోదాలు, ఫంక్షన్లు, సినిమాలకు దూరంగా ఉండాలన్నారు. గత ఏడాది నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటి విద్యాసంస్థలలో 169 మంది సీట్లు సాధించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నా వంతుగా ప్రత్యేక తరగతులతోపాటు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివించి పిల్లల బంగారు భవితకు బాటలు వేయాలని ఉత్తరంలో వివరించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

సిపి డాక్టర్ అనురాధ

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 30, ప్రభాతవార్త : నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని..వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలని సీపీ డాక్టర్ అనురాధ సూచించారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించి వేడుకలు జరుపుకోవాలన్నారు. మద్యం తాగి వేగంగా వాహనాలు నడిపేవారిపైనా, త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతలు కొడుతూ అశాంత వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా డిసెంబరు 31న విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై డాగ్స్ స్క్వాడ్, ప్రత్యేక బృందాలు ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మైనర్ బాలికలకు వాహనాలు ఇవొద్దన్నారు.వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో డిజెలు నిషేధించడం జరిగిందని వివరించారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

మర్కుక్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దామర కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 31వ బాలల సైన్స్ పోటీలో జాతీయస్థాయికి ఎంపికకాగా జిల్లా కలెక్టర్ మను చౌదరి సోమవారం అభినందించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇదిలావుండగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ వెంకటరాములు జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులు అశ్వంత్,కార్తిక్‌చారితోపాటు గైడ్ ఉపాధ్యాయుడు చిన్న బ్రహ్మయ్యను శాలువాతో సన్మానించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో త్రిశతి పద్య పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బుద్ధ ప్రసాద్, కల్వకుంట్ల రాజేశ్వర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 30,ప్రభాతవార్త: విజయవాడలో జరిగిన 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో సిద్దిపేట ప్రాంతానికి చెందిన డాక్టర్ కల్వకుంట్ల రాజేశ్వర్‌రెడ్డి రూపొందించిన మువ్వలు అనే అధునిక ఛందస్సులో రచించిన వెలుగులు అనే త్రిశతి పద్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మాజీ మంత్రి బుద్ధప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరెడ్డి, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. 6వ ప్రపంచ తెలుగు మహాసభల వేదికపైన డాక్టర్ కలకుంట్ల రాజేశ్వర్‌రెడ్డిని సన్మానించారు.

కొనసాగుతున్న సిఎం కప్ క్రీడా పోటీలు

సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల దృశ్యం

సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 30 ప్రభాతవార్త: జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్‌బాల్ క్రీడాపోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా యువజన, క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు తెలిపారు. సోమవారం రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలకు సంబంధించి జిల్లా క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు మాట్లాడుతూ పురుషులకు అవుట్ డోర్ స్టేడియంలో, మహిళలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. సోమవారం మ్యాచ్‌లు ముగిసేనరికి పురుషుల విభాగంలో నిజామాబాద్, మెదక్, సిద్ధిపేట, హనుమకొండ జిల్లా జట్లు సెమీ ఫైనల్ చేరాయి. మహిళల విభాగంలో నిజామాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, హైదరాబాద్ జిల్లా జట్లు సెమీఫైనల్ చేరాయి.కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్‌శర్మ, ఎస్ఏటీజీ పరిశీలకుడు భరత్‌కుమార్, పీడీలు శ్రీనివాసరావు, మాధవరెడ్డి, శ్యామ్, రవి, దేవేందర్‌రెడ్డి, రాజేందర్, చంద్రమోహన్, అశోక్, గోవర్ధన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటరు జాబితా పూర్తి వివరాలు ప్రచురణ

మెదక్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్‌రాజ్

సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30 ప్రభాతవార్త: మెదక్-నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం తుది, పట్టభద్రుల ఓటరు జాబితాను సోమవారం ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితా రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాలయాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్‌ల వద్ద, పట్టభద్రుల నియోజకవర్గ స్టేషన్ వద్ద పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో నమోదైన ఉపాధ్యాయులు, అలాగే పట్టభద్రులు ఓటరు జాబితా వివరాలను పరిశీలించి, సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు. మెదక్ జిల్లాలో పోలింగ్ స్టేషన్స్-21, పురుషులు-766, స్త్రీలు-515, మొత్తం ఓటర్లు 1281 మంది అని వివరించారు. అలాగే పట్టభద్రుల ఓటరు జాబితా వివరాలు పోలింగ్ స్టేషన్స్-22, పురుషులు-8533, స్త్రీలు-3420, మొత్తం ఓటర్లు 11953 మంది అని తెలిపారు.

రాంరెడ్డి కుంటను సర్వే చేసి హద్దులు నిర్ణయించాలి

-తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు

వెల్దుర్తి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఏదులపల్లి గ్రామంలో గల రాంరెడ్డి కుంట సర్వే నెం. 95లో పది ఎకరాలు ఆక్రమణకు గురైందని, ఈ కుంటను పూర్తి సర్వే చేసి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం సీపీఎం మండల నాయకులు తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదుల పల్లిలోని సుమారు పది ఎకరాల రాంరెడ్డి కుంటను ఆక్రమార్కులు ఆక్రమించుకుంటున్నారని అన్నారు. ఇలాగే ఉంటే కుంటను కరుమరుగు చేసే ప్రమాదం పొంచి ఉందన్నారు. కావున తక్షణమే రాంరెడ్డి కుంటను పూర్తిగా సర్వే చేసి ఎంత విస్తీర్ణంలో ఉందో అంత వరకు హద్దులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు గౌరీ, నరేందర్, కుమార్, శ్రీనివాస్, రాములు తదితరులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులు చర్యలుచేపట్టాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజలు ప్రజావాణిలో సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకంతో వస్తారని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయెద్దన్నారు.

కార్యక్రమంలో జిల్లా అదనపు కలె క్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగ రాజమ్మ, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ అర్యా,వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూంలపై విచారణ చేయాలి...

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కెసిఆర్ నగర్‌లో

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

డబుల్ బెడ్‌రూంలు కేటాయించిన వారు అమ్మకాలు పెడుతున్నారని..లబ్దిదారులు కాకుండా ఇతరులు నివాసముంటున్నారని వెంటనే ఇంటింకి వెళ్లి విచారణ చేపట్టాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు అనిల్‌కుమార్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరికి ఫిర్యాదు చేశారు. కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూంలు కేటాయించిన లబ్దిదారులు ఇళ్లల్లో ఉండడం లేదని చాలా వరకు తాళాలు వేసి ఉన్నాయని అనిల్‌కుమార్ తెలిపారు. విచారణ చేసి అనర్హులను తొలిగించి నిజమైన గూడు లేని పేదలకు డబుల్ బెడ్ రూంలు కేటాయించాని విన్నవించారు.

మాట్లాడుతున్న ఎన్ వీరయ్య

ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం వామపక్షాలకే సాధ్యం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గం సభ్యుడు ఎన్ వీరయ్య

సంగారెడ్డి బ్యూరో డిసెంబరు 30, ప్రభాతవార్త : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాటం సాగించేది కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిస్టులేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ వీరయ్య అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని పార్టీ కార్యాలయంలో వచ్చే నెల 25 నుంచి 28 వరకు జరిగే పార్టీ రాష్ట్ర 4వ మహాసభల వివరాలు వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపిలకు ప్రజా సమస్యలపై పట్టింపు లేదని రాజకీయ ప్రయోజనాలకే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటారని ఆయన ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పార్టీల వైపు ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలు రాష్ట్ర ముఖ చిత్రాన్ని మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశాల్లో రాష్ట్ర రాజకీయాల్లో వామపక్షాల ప్రాధాన్యత, పాత్రపై చర్చించడం జరుగుతుందన్నారు రాష్ట్రంలోని బొగ్గు గనులు ప్రైవేటుపరం చేస్తున్నప్పటికీ టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు స్పందించడం లేదన్నారు ఆర్టీసీ కార్మికులపై పెట్టిన కేసులు ఇప్పటికీ ఎత్తివేయలేదని గుర్తు చేశారు. ప్రధాని మోడీ హయాంలోనే మహిళలపై లైంగిక దాడులు పెరిగాయని అన్నారు. కులఅహంకార దాడులు పెరిగాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కావాలంటే రాష్ట్రంలో సిపిఎం పార్టీ ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు చుక్క రాములు మాట్లాడుతూ సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలకు 33 జిల్లాల నుండి 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని. సంగారెడ్డిలో బహిరంగ సభ జరుగుతుందని. ముఖ్యఅతిథిగా బృందాకారత్ హాజరవుతారని అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు అడివయ్య, జయరాజు, మల్లికార్జున్ అతిమేల మాణిక్, నర్సింలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ వద్దంటూ అఖిలపక్ష నేతల ధర్నా

-బొంతపల్లిలో నేషనల్ హైవేపై నిలిచిన ట్రాఫిక్

గుమ్మడిదల, డిసెంబరు 30 ప్రభాతవార్త: పేద ప్రజలు, రైతులు అధికంగా ఉన్న గ్రామాలను మున్సిపాలిటీగా మారిస్తే పన్నుల భారం భరించలేమంటూ అఖిల పక్ష నేతలు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం చేపట్టిన కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు వ్యతిరేకంగా సోమవారం మండల పరిధిలోని బొంతపల్లిలో మెదక్-హైదరాబాద్ నేషనల్ హైవేపై ధర్నా చేపట్టారు. నేతలందరూ రోడ్డుపై భైఠాయించడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆందోళన ఎంతసేపటికీ విరమించకపోవడంతో పోలీసులు బలవంతంగా ఆందోళన ను విరమింపజేశారు.

ముద్దాపూర్‌లో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎసిపి పురుషోత్తంరెడ్డి

అట్రాసిటీ కేసుపై విచారణ

గజ్వేల్ ఎసిపి పురుషోత్తంరెడ్డి

కొండపాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త : దళిత కుటుంబాల సాంఘిక బహిష్కరణపై ఎస్సీ, ఎస్టీ అట్రాసీటి కేసులో విచారణ చేసిన గజ్వేల్ ఎసిపి పురుషోత్తంరెడ్డి. వివరాలు ఇలాఉన్నాయి. కుకునూరుపల్లి మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామానికి చెందిన దళిత మహిళ ఎలూరి రాజవ్వ కొన్ని రోజులుగా కుటుంబంతోపాటు మరి కొంత మంది కుటుంబాలను గ్రామస్తులు కొంత మంది కలిసి 2021లో జరిగిన అట్రాసిటీ కేసుకు సంబంధించిన పాత కక్షలను మనస్సులో పెట్టుకుని వివిధ రకాలుగా సాంఘిక బహిష్కరణ చేస్తున్నారని కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో రాజవ్వ ఫిర్యాదు మేరకు ఈ నెల 25న అదే గ్రామానికి చెందిన ఐదుగురి వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. గజ్వేల్ ఎసిపి, తొగుట సిఐ లతీఫ్‌తో కలిసి ముద్దాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పిటిషన్ ఇచ్చిన వ్యక్తితోపాటు ఆమె కుమారుడు ప్రవీణ్‌ను విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనం తరం గ్రామస్తులతో మాట్లాడారు. కేసు విచారణ ఇంక పూర్తి కాలేదన్నారు, అయన వెంట ఎఎస్ఐ శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనంపల్లి పర్యటనను విజయవంతం చేయండి

-మైనార్టీసెల్ రాష్ట్ర నాయకుడు సయ్యద్ బాబా

గజ్వేల్ టౌన్, డిసెంబరు 30 (ప్రభాతవార్త):

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్ పర్యటనను విజయవంతం చేయాలని మైనార్టీసెల్ రాష్ట్ర నాయకుడు సయ్యద్ బాబా పిలుపునిచ్చారు. జనవరి 8న మైనంపల్లి గజ్వేల్ నియోజకవర్గ పర్యటన సందర్భంగా సోమవారం హైద్రాబాద్‌లో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా సయ్యద్ బాబా మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్ పర్యటనను విజయవంతం చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. మైనంపల్లిని కలిసిన వారిలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, గోపాల్‌రావు, గజ్వేల్, ములుగు మండలాల అధ్యక్షులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌గుప్త, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు, నాయకులు మామిడి కృష్ణ, బయ్యారం మల్లారెడ్డి, సింగం రాజు, అనిల్‌రెడ్డి, కృపానందం, రతన్, భూపాల్‌రెడ్డి, తిరుపతి, నల్ల శ్రీను, జానీ, రవి తదితరులు ఉన్నారు.

కొత్త సంవత్సరం వేడుకల పేరుతో శాంతిభత్రలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 30, ప్రభాతవార్త:

నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజల శాంతి, భద్రతలకు విఘాతం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని, సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. డిసెంబర్ 31 సాయంత్రం పోలీస్ బృందాలు విస్తృత స్థాయిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తాయని, పట్టణ ప్రాంతాలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాలలో రోడ్లపై తనిఖీలు ఉంటాయని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకలకు, పార్టీలకు, డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, పెద్ద శబ్దాలతో కూడిన డీజేలు, మైకులు ఏర్పాటు చేస్తే డీజేలను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఇట్టి విషయాల్లో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే సంబంధిత వాహన, కుటుంబ సభ్యులపై కూడా చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించుకునే ఎలాంటి కార్యక్రమాలైన తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అన్నారు.జిల్లావ్యాప్తంగా 30, 30పోలీసు యాక్ట్ అమలులో ఉందని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 కు సమాచారం అందించాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఎస్పి సంగారెడ్డి జిల్లా ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

గోవా మద్యం తరలిస్తూ పట్టుబడిన యువకులు

గోవా మద్యం పట్టివేత

-కారు సీజ్.. నలుగురు వ్యక్తుల అరెస్టు

జహీరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త: నూతన సంవత్సరం వేడుకల కోసం కొందరు అక్రమార్కులు గోవా నుంచి తరలిస్తున్న 1.60 లక్షల విలువ గల గోవా మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న సంఘటన సోమవారం జరిగింది. ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం... గోవా నుంచి కారులో తరలిస్తున్న 64 మద్యం బాటిళ్లు (1.60 లక్షల విలువ గలవి) తరలిస్తుండగా జహీరాబాద్ డిటిఎఫ్ టీం, ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న మద్యంతో పాటు కారును స్వాధీనం చేసుకున్నామన్నారు.

మరో చోట 34 బాటిళ్లు సీజ్...

అక్రమంగా 34 మద్యం బాటిళ్లను తరలిస్తున్న అక్రమార్కులు ఎక్సైజ్ పోలీసులను గుర్తించిన మద్యం బాటిళ్లను అక్కడే వదిలేసి పరారైన సంఘటన సోమవారం జరిగింది. అక్రమంగా తరలిస్తున్న మద్యంను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ కమలహాసన్‌రెడ్డి, మెదక్ డిసి హరికిషన్, ఏసీజి శ్రీనివాస్‌రెడ్డి,ఎస్ఏ నవీన్‌చంద్ర అభినందించారు.
ఫోటో3: దొంగతనం జరిగిన అన్నపూర్ణ రా రైస్ మిల్లు

రైస్ మిల్లులో చోరీ

సీసీ టీవీ ఫుటేజీలో రికార్డు అయిన దొంగతనం దృశ్యం

కొల్చారం, డిసెంబరు 30 ప్రభాతవార్త: మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులోని అన్నపూర్ణ రా రైస్ మిల్లులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గది తాళాలు పగలగొట్టి బీరువాలో నుంచి రూ. 50 వేలు నగదును అపహరించారు. రైస్‌మిల్లులో చోరీలకు పాల్పడుతున్న వీడియోలు సీసీ టీవీ ఫుటేజీలో రికార్డు అయ్యాయి. ఘటన స్థలానికి ఎస్ఐ మహమ్మద్ గౌస్ చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు..

మహిళ మృతి

కొల్చారం, డిసెంబరు 30 ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా దేవి దర్శనానికి కుటుంబ సభ్యులతో బయలుదేరిన కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ మృతి చెందిన ఘటన అప్పాజీపల్లి గ్రామ శివారులో మెదక్-నర్సాపూర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. ప్రమాదానికి సంబంధించి కొల్చారం ఎస్ఐ మహమ్మద్‌గౌస్ కథనం ప్రకారం... హైదరాబాద్ షేక్‌పేట సీతానగర్‌కు చెందిన బోంగోని చంద్రకాంత్, భార్య నవ్యశ్రీ(28), ఇద్దరు కూతుళ్లు తన్విశ్రీ, సహస్రతో కలిసి ఉదయం కారులో ఏడుపాయల వనదుర్గా దేవి దర్శనానికి బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారు అప్పాజీపల్లి గ్రామ శివారులో ప్రాథమిక పాఠశాల మూలమలుపు వద్దకు రాగానే అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వీరిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య నవ్యశ్రీ పరిస్థితి విషమంగా మారడంతో వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు తెలిపారు.

సంఘటన స్థలంలో నుజ్జునుజ్జయిన కారు

రహదారి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న

కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోండి

హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 30, ప్రభాతవార్త

జాతీయ రహదారి 765 డిజి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరికి కోహెడమండలం సముద్రాల గ్రామానికి చెందిన యువకుడు ఫిర్యాదు చేశాడు. సోమవారం సిద్దిపేట కలెక్టరెట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసిన యువకుడు ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట వరకు జరుగుతున్న జాతీయ రహదారిపనులు 2022 సెప్టెంబరులో ప్రారంభం కాగా అప్పటి నుండి రెండేళ్లు గడుస్తున్నా పనుల పట్ల వారు నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును వివరించారు. కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్ల 2024 మే నెల వరకే 14 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ముల్కనూర్, హుస్నాబాద్, కోహెడ, రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదైనట్లు తెలిసిందని, ఇదిలా ఉంటే రోడ్డు ప్రమాదంలో పందలాది మందికి గాయాల య్యాయని ఆరోపించారు. అంతేకాకుండా సముద్రాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్నో ఏళ్ల క్రితం నుంచి ఉన్న కల్వర్టును అధికారులు అనాలోచితంగా తొలగించి అక్కడ తిరిగి కల్వర్టు ఏర్పాటు చేయకపోవడంతో ఆ కాలనీ వాసులు చిన్నపాటి వర్షానికి నీళ్లలో బిక్కు బిక్కుమంటూ జీవించారని వర్షంలో మునిగిపోయిన కాలనీ ఫొటోలను కలెక్టర్‌కు చూపించారు. సమస్య పరిష్కారం కోసం అధికారులకు, కాంట్రాక్టర్‌కు చెప్పినా పట్టించుకోలేదని తాత్కాలిక పరిష్కారం కోసం సముద్రాల గ్రామ కార్యదర్శి రేగుల తిరుపతి పంచాయతీ సిబ్బందితో రోడ్డు పక్కన ఉన్న మురుగు కాలువ

ప్రజావాణిలో సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరికి యువకుడి ఫిర్యాదు

కలెక్టర్‌కు జాతీయ రహదారి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తున్న యువకుడు

లోకి నీటిని మళ్లించాడని, కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదన్నారు. సమస్య పరిష్కారం కోసం తీసేసిన కల్వర్టును తిరిగి నిర్మించాలని కలెక్టర్‌కు వివరించారు. జాతీయ రహదారి విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాంట్రాక్టర్‌కు చెప్పుకుందామని ఫోన్ చేస్తే వారిపై పరువునష్టం కేసులు వేస్తామని బెదిరింపులకు దిగుతున్నారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల తనకు సంబంధించి కారు పాడైపోయి రూ. 50 వేల వరకు నష్టపోయానని, తన నష్టానికి కారకులైన కాంట్రాక్టర్‌తోపాటు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. అయితే యువకుడి ఫిర్యాదును స్వీకరించిన కలెక్టర్ జాతీయ రహదారి ఈఈతో విచారణ జరిపించి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుక

ట్రేసా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నూతనంగా ఎన్నికైన ట్రేసా జిల్లా కార్యవర్గం

సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 30, ప్రభాతవార్త:
తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సెర్వీసెస్ అసోసియేషన్ (ట్రేసా) సంగారెడ్డిజిల్లా నూతనకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కో ఆర్డినేటర్ నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో నూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కె.గంగాధర్‌రావ్, కార్యదర్శిగా యమ్.కిరణ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు, పి.దశరథ్, కోశాధికారిగా కె.బాలరాజు తదితరులతో నూతనకమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా నారాయణరెడ్డి వ్యవహరించారు. సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ట్రెసా అలుపెరుగని పోరాటంచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లకుచెందిన రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పుట్టగొడుగుల సాగుపై అవగాహన

నర్సాపూర్, డిసెంబరు 30, ప్రభాతవార్త:
నర్సాపూర్‌పట్టణంలోని రైతువేదికలో ఈనెల31 మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పుట్టగొడుగుల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి దీపిక తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతునేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి ఐఏఎస్, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ప్రమీల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పుట్టగొడుగుల సాగుపై అవగాహన కలిగిస్తారని తెలిపారు. అంతేగాక వ్యవసాయ శాస్త్రవేత్తలతో పరస్పరచర్చలు, రైతులకు సూచనలు ఇస్తూ వారి అభిప్రాయాలు తెలుసుకుంటారని తెలిపారు. ఈమేరకు ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి రైతులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి దీపిక కోరారు.

ఏకీకృత పెన్షన్ మాకొద్దు

పొడిచన్‌పల్లిలో కరపత్రం ఆవిష్కరిస్తున్న సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు

పాపన్నపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:
యుపిఎస్ విధానం వద్దంటూ కరపత్రాన్ని సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో సిపిఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మండలపరిధిలోని పొడిచన్‌పల్లిగ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో తెలంగాణరాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కల్వల్ శ్రీకాంత్‌లు కరపత్రాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కేంద్రమంత్రివర్గం యుపిఎస్ విధానానికి ఆమోదం తెలిపిందని, 1 ఏప్రిల్ 2025నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలుచేయనున్న ఏకీకృత పెన్షన్ విధానం ఉద్యోగులను మోసగించి కార్పొరేట్ల కడుపులునింపడానికి వచ్చిందే తప్పితే ఉద్యోగుల కుటుంబానికి సామాజికభద్రత చేకూర్చే పథకం కాదని ఆందోళన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా సంఘం సభ్యత్వాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లాకోశాధికారి చంద్రం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేష్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల కోసం పాట్లు

గవ్వలపల్లిలో పెన్షన్ కోసం పాట్లు పడుతున్న జనం

చిన్నశంకరంపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:
ప్రభుత్వం అందించే పెన్షన్లు తీసుకోవడానికి వృద్ధులు పడరానిపాట్లు పడుతున్నారు. మండలపరిధి గవ్వలపల్లిలో తపాలాశాఖ వారు ప్రతినెల ఆసరా పెన్షన్లను అందిస్తుంటారు. అంబాజీపేట, కొర్విపల్లి, గవ్వలపల్లి తండా, కొర్విపల్లి తండాలో సుమారు 600మందికి పైగా లబ్ధిదారులు పెన్షన్లను తీసుకోవడానికి ఇక్కడికి వస్తుంటారు. ఆయాగ్రామాలకు సుమారు 4కిలోమీటర్ల దూరంలో గవ్వలపల్లి ఉండటంతో ప్రత్యేకంగా ఆటోలో వచ్చి డబ్బులు తీసుకోవాల్సిందే. డబ్బులను తీసుకోవడానికి గంటల తరబడి వేచి చూస్తున్నామని, వరుసలో నిలబడే ఓపికలేక ఆసరాగా కుటుంబసభ్యుల్ని లేదా పిల్లల్ని తెచ్చుకుంటున్నామని వృద్ధులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకొని గ్రామాల వద్దకే వచ్చి పెన్షన్లను అందించేలా చూడాలని వృద్ధులు, వికలాంగులు కోరుతున్నారు.

ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ మండల నాయకులు

కోట్‌పల్లి,డిసెంబరు 30,ప్రభాతవార్త: కోట్‌పల్లి మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో సోమవారం నాడు నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్సై అబ్దుల్ గఫార్‌ను కోట్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచులు గొడ్డలి మల్లయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అయనను శాలువతో పూలమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాంచెందర్, కృష్ణ, వెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సిములు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్ష ఉలు కొండల్‌రెడ్డి, మండల పార్టీ మైనార్టీ నాయకులు మహబూబ్ హుసెన్, హశం, మైనోద్దిన్, రషీద్, కరీం,సాధత్, మాణిక్యం, పెంట య్య, వెంకటేశం, ఏసు, రవికుమార్, స్వామిదాస్, ఎల్లయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

కడ్తాల్, డిసెంబరు 30, ప్రభాతవార్త: ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని కడ్తాల్ సిఐ శివప్రసాద్ ఒ ప్రకటనలో తెలిపారు. మద్యంతాగి బండినడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. రోడ్లపై కేక్‌కటింగ్, మద్యంసేవించి అల్లర్లకు పాల్పడడం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రోడ్లు, బహిరంగప్రదేశాలలో డిజెలు, సౌండ్‌సిస్టంలు వినియోగిస్తూ ఇతరులకు ఇబ్బందికలిగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

విద్యార్థులలో నైపుణ్యాల పెంపుకు ఒప్పందాలు

వటాన్‌ఫెరు, డిసెంబరు 30, ప్రభాతవార్త:
చెన్నై డిజిటల్ సొల్యూషన్స్, స్ట్రక్చరల్ సొల్యూషన్స్, ఇంక్లైన్ ఇన్వెస్టన్స్‌తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విడివిడిగా ఒప్పందాలు చేసుకుంది. విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించి, ఆవిష్కరణలను ప్రోత్సహించి, భవిష్యత్ నాయకులుగా, వ్యవస్థాపకులుగా ఎదగడానికి మార్గం సుగమంచేసేలా ఇటీవల మూడు కీలకమైన అవగాహనా ఒప్పందాలను విడివిడిగా చేసుకుంది. చెన్నై డిజిటల్ సొల్యూషన్స్(సీడీఎస్), స్ట్రక్చరల్ సొల్యూషన్స్(ఎస్ఎస్), ఇంక్లైన్ ఇన్వెస్టన్స్(ఐఐ)లతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. పరిశ్రమలో విశ్వవిద్యాలయ సంబంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఎంవోయూలపై సంతకంచేసింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధిచేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడంపై సిడిఎస్‌తో కుదుర్చుకున్న అవగాహనా ఒప్పందంపై దృష్టి పెడుతుంది. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను మెరుగుపరచి, వారిని ఆయారంగాలకు తగ్గ నిపుణులుగా తీర్చిదిద్దడానికి స్ట్రక్చరల్ సొల్యూషన్స్ తోడ్పడుతుంది. గీతంలో సిలికాన్ కోర్ ఏఐఆర్ అండ్ డి కేంద్రాన్ని ఇంక్లైన్ ఇన్వెస్టన్స్ ఏర్పాటు చేస్తుంది. ఇది సిస్టమ్‌ఆన్‌చిప్ (ఎస్ఓసీ) ప్లాట్ ఫారమ్‌లలో కృత్రిమమేధతో నడిచే వీడియో అనలిటిక్స్, ప్రసారపరిష్కారాలలో ప్రత్యేకత కలిగి ఉంది. మూడేళ్లపాటు అమలులో ఉండే ఈఒప్పందాలపై గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, సిడిఎస్ ఎండి డి.సత్యనారాయణ చెన్నప్రగడ, ఎస్ఎస్ ఎండి ఈ.ద్వారకానాథ్, ఐఐ సహవ్యవస్థాపకుడు, సిటిఓ డాక్టర్ బి.ప్రదీప్‌కుమార్ సంతకాలు చేశారు. గీతం ప్రతినిధులు డాక్టర్ దివ్యకీర్తి గుప్తా, ఫకృద్దీన్ షేక్, దామోదర్ తదితరులు ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈభాగస్వామ్యాలు విద్య,పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ముఖ్యమైన దశను సూచిస్తున్నాయని, పరిశ్రమ ప్రముఖులతో కలిసి పనిచేయడం ద్వారా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, వాస్తవ ప్రపంచ అనుభవంతో సన్నద్ధం చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్టు రిజిస్ట్రార్ డాక్టర్ గుణశేఖరన్ పేర్కొన్నారు.

బిలాదాకల భూములు గిరిజనులకే దక్కాలి

తహసీల్ ముందు వెలిమల తండా వాసులు ఆందోళన దృశ్యం

రామచంద్రాపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త:
తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెట తండాలో గల బిలాదాకల భూములు సాగు చేసుకుంటున్న తమకే దక్కాలని గిరిజనులు సోమవారం రామచంద్రాపురం తహసీల్దార్ కార్యాలయం ముందు భైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గిరిజనుల పరిరక్షణ నాయకులు, వెలిమెల మాజీ సర్పంచ్ రాజ్యం మహీపాల్‌గౌడ్ మాట్లాడుతూ వెలిమెల, కొండకల్ ప్రాంతాలకు చెందిన గిరిజనులు గత 80సంవత్సరాలుగా భూములను సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. నాటినుంచి గిరిజనులు సదరు భూములను చట్టపరంగా తమకు దక్కేలా చేయాలని కార్యాలయాల మట్టూ ప్రదక్షిణలు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. సంవత్సరాల తరబడి కబ్జాలో ఉంటూ సాగుచేసుకుంటున్న భూములను కొందరు అధికారులు బడాబాబులకు కట్టబెట్టేందుకు కుతంత్రాలు చేస్తున్నట్లు తెలుస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. భూముల వివరాలు తమకు అందించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించినట్లు పేర్కొన్నారు. గిరిజనుల భూములు గిరిజనులకే దక్కాలని, లేకుంటే తమ భూములను దక్కించుకునేందుకు ఎంతదూరమైనా వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు గిరిజనులు నిరసనకు దిగడంతో పోలీసులు బందోబస్తును ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో అన్నానాయక్, గోపాల్‌నాయక్, మున్ని అంజ్మ, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభాపరీక్షలు

విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న మండలవిద్యాధికారి పుష్పవేణి

చిన్నశంకరంపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:
మండలపరిధి జడ్పీ ఉన్నతపాఠశాలలో వివిధగ్రామాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సాంఘికశాస్త్రం ప్రాముఖ్యతపై ప్రతిభాపరీక్షలను నిర్వహించారు. ఆంగ్లమాధ్యమంలో ఆదర్శపాఠశాల చిన్నశంకరంపేట విద్యార్థినిలు కావేరి ప్రథమస్థానం, వైష్ణవి ద్వితీయస్థానం, జడ్పీ ఉన్నతపాఠశాల మిర్జాపల్లికి చెందిన ఆయేషా తృతీయస్థానంలో విజేతలుగా నిలిచారు. తెలుగు మాధ్యమంలో చిన్నశంకరంపేట కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థి మానస మొదటిస్థానం, మడూర్ జడ్పీటిసి విద్యార్థిని దుర్గాభవాని ద్వితీయస్థానం, కస్తూర్బాగాంధీ విద్యార్థిని బిందూబాయ్ తృతీయస్థానంలో నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను మండలవిద్యాధికారి పుష్పవేణి అభినందించి, బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి పోచయ్య, ప్రధానోపాధ్యాయులు దీప్లానాయక్, ఆంజనేయులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లసంవత్సరాది వేడుకలపై ఆంక్షలు

చిన్నశంకరంపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:
ఆంగ్లసంవత్సరాది వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జరుపుకోవాలని చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. సోమవారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబరు 31వ తేది రాత్రి నిర్వహించే వేడుకలపై ప్రజలభద్రతను దృష్టిలో ఉంచుకొని ఆంక్షలు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈవేడుకల్లో మద్యంతాగి వాహనంనడుపరాదని, మండల వ్యాప్తంగా విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహిస్తామన్నారు. మద్యంతాగి వాహనాలునడిపితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. డిజెలకు అనుమతి లేదని స్పష్టంచేశారు.

పోలీస్‌స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీచేసిన డిఎస్పీ

పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న డిఎస్పీ వెంకటరెడ్డి

శివ్వంపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:
శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌ను తూప్రాన్ డిఎస్పి వెంకటేశ్వర్లు సోమవారం ఆకస్మికంగా తనిఖీచేసి స్టేషన్ రికార్డులను క్రైమ్‌ఫైల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉంటూ నిఘా ఏర్పాటుచేయాలని అదేవిధంగా సిసి కెమెరాల గురించి వాహనాల తనిఖీ గురించి పోలీస్‌సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, ఎస్సై మధుకర్‌రెడ్డి, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పద్మశాలిసంఘం నూతనసంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ కాశీనాథ్

జహీరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:
జహీరాబాద్‌పట్టణం పద్మశాలిసంఘం నూతనసంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం ఎస్ఐ కాశీనాథ్ సంఘనాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ గిరి, కపిల్‌చిట్‌ఫండ్ మేనేజర్ నాదం పాండు, పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, ప్రధానకార్యదర్శి కర్దాస్ మనోహర్, కోశాధికారి గడ్డం నాందేవ్, పద్మ రమేష్, కనుకుంట్ల నరసింహులు, ఒగ్గు విఠల్, దోమల పండరి, పల్లె తుకారాం, కొడపాక నాగరాజు, కొంద శివరాజ్, మారెల్లి వెంకటయ్య, సగ్గం విఠల్, సగ్గం శ్రీనివాస్, గడ్డం పాండు, గూడ జగన్, గుంజోటి విజయ్, ఎన్నం ప్రకాష్, కోస్గి ప్రభు, సగ్గం విజయ్, గుజ్జరి రాందాస్, ఇంజామూరి మల్లేష్, పెగడ శ్రీనివాస్ గాజుల రామలింగం, చిప్ప సత్యనారాయణ, కొప్పెర లక్ష్మన్, అప్పం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోచమ్మతల్లికి రవీందర్ యాదవ్ పూజలు

షాద్‌నగర్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): షాద్‌నగర్ మున్సిపాలిటీ భగత్ సింగ్ కాలనీలో గల ఐపోచమ్మ అమ్మవారి దేవాలయంలో సోమవారం అమావాస్య ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అందె సరిత, జంగరాజు దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ దేవతలు శక్తి స్వరూపాలని, అమావాస్య రోజుల అమ్మవారిని కొలిస్తే మంచి జరుగుతుందని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, నాయకులు రఘునాథ్ యాదవ్, లక్ష్మీనరసింహ్మా రెడ్డి, అందె పైలయ్య, భాస్కర్, అందె మహేశ్వర్, గుండు అశోక్, అల్లాడ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిన సిపిఐ నాయకులు

కొడంగల్ రూరల్, డిసెంబరు 30, ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజక వర్గము నుండి భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ ఆధ్వర్యంలో 100 సంవత్సరాల, శత వార్షికోత్సవాల సందర్భంగా, నల్గొండలోని వి బి. కాలేజీ గ్రౌండ్లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు, వెళ్తున్న సిపిఐ నాయకులు. సిపిఐ పార్టీ సీనియర్ నాయ కులు ఇందనూరు బషీర్, కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి, ఎండి మహమ్మద్, వివిధ మండలాల కార్యదర్శులు, శిరసాని శ్యాంసుందర్, ముతుల రాజు, గౌరారం కావలి లక్ష్మణ్, ఎండి ముస్తఫా, ఎర్ర రాజు, ఎం బందేప్ప,, తలారి బాలప్ప నీటూరు, కొండని బండెప పాల్గొన్నారు.

చెట్టు కొమ్మలను తొలగించాలి

11 కెవిపై ఉన్న చెట్టుకొమ్మ

చిన్నశంకరంపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:
చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట గ్రామశివారులో 11కెవి విద్యుత్ తీగలపై ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మలు విరిగిపడితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని, విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.

పాఠశాలల్లో సిసి కెమేరాల ఏర్పాటు

ముక్తాపూర్ పాఠశాలో సిసి కెమెరాలు ఏర్పాటు దృశ్యం

నాగల్‌గిద్ద, డిసెంబరు 30, ప్రభాతవార్త:
మండలపరిధిలోని ముక్తాపూర్ గ్రామంలోని ప్రాథమికపాఠశాలలో సోమవారం గ్రామస్థుల సహకారంతో సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో సిసి కెమెరాల ఏర్పాటుపట్ల గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తంచేశారు.

నల్గొండ బహిరంగసభకు సిపిఐ నాయకులు

నల్గొండ బహిరంగసభకు బయలెక్కిన సిపిఐ నాయకులు

నారాయణఖేడ్, డిసెంబరు 30, ప్రభాతవార్త:
భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) శతవార్షికోత్సవ ఉత్సవాలను పురస్కరించు కుని సోమవారం నారాయణఖేడ్ పట్టణంనుంచి సిపిఐ నాయకులు తరలి వెళ్లారు. బహిరంగసభకు తరలివెళ్లిన వారిలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి ఆనంద్, జిల్లాకార్యవర్గసభ్యులు దత్తురెడ్డి, కౌన్సిల్‌సభ్యులు చిరంజీవి, పుప్పాల అశోక్, సిహెచ్ అశోక్, రాము, సంజీవ్, ప్రశాంత్ ఉన్నారు.

మహ్మద్ ఫరీదుద్దీన్‌కు ప్రముఖుల ఘన నివాళి

మాజీమంత్రి ఫరీదుద్దీన్‌కు నివాళులు అర్పిస్తున్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:
మాజీమంత్రి మహ్మద్ ఫరీదుద్దీన్ సేవలు చిరస్మరణీయమని, ఫరీదుద్దీన్ లేనిలోటు తీరనిదని ఎమ్మెల్యే కొనింటి మాలాణిక్‌రావు, సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డిలు అన్నారు.
సోమవారం పట్టణంలోని ఫరుద్దీన్ నివాస గృహంలో మహ్మద్ పరీదుద్దీన్ 3వ వర్ధంతిని పురస్కరించుకుని వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు, చైర్మన్ గిరిధర్‌రెడ్డిలు వేరువేరుగా చేరుకుని ఫరీదుద్దీన్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘననివాళులు అర్పించారు. ఫరీదుద్దీన్ జహీరాబాద్ ప్రాంతానికి అందించినసేవలను ఎమ్మెల్యే, చైర్మన్‌లు కొని యాడారు.
ఆయాకార్యక్రమాల్లో మార్కెట్‌కమిటి మాజీచైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్ మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, నాయకులు మచ్చెందర్, గంగ్వార్ వీరారెడ్డి, నీల వెంకటేశం, నర్సింహాగౌడ్, బండి మోహన్, కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లానాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పెండింగ్ డిఎలు వెంటనే చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 30, ప్రభాతవార్త:
ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ డిఎలు వెంటనే చెల్లించాలని, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, తెలంగాణ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వై.నర్సింలు, ప్రధాన కార్యదర్శి రాహుల్ కోరారు. సోమవారం సంగారెడ్డిలోని సంఘం భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిపిఎస్ విధానంతో ఉద్యోగులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని పిఆర్‌సిని కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు రవి, బస్వరాజ్, నర్సింలు, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

కారిన్యం వెనుక కన్నీటి కథలు...

-కలవరపరుస్తున్న ఖాఖీల ఆత్మహత్యలు

పాపన్నపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:
న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడే కనపడని నాల్గవ సింహమేరా పోలీస్ అన్న దానికి భిన్నంగా ఖాకీల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుండటం ఆశాఖను కలవరపెడుతోంది. ధైర్యానికి ఆత్మధైర్యానికి నిలువుటద్దంగా నిలిచే ఖాకీలు క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటూ తప్పుచేసే వారి భరతం పట్టించే పోలీసుల జీవితాల్లో కన్నీటి వ్యథలు ఉన్నా, విధి నిర్వహణలో నిబ్బరంగా కనిపిస్తున్నా, వారిలోసైతం ఆత్మనిబ్బరం సన్నగిల్లుతోంది. కారిన్యం వెనుక కన్నీటి వ్యథలు ఉంటాయని కష్టం వచ్చినప్పుడే తెలుస్తుంది. పోలీసులు శాఖలో ఎస్ఐల నుంచి మొదలుకొని కానిస్టేబుల్ వరకు ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయి అనాలోచితనిర్ణయాలు తీసుకుని ఆత్మహత్యలు చేసుకోబోతున్నారు. తాజాగా ఉమ్మడి మెదక్‌జిల్లాలో ఒకేరోజు ఇరువురు కానిస్టేబుళ్లు ఆత్మహత్యలు చేసుకున్నారు.

-వని ఒత్తిడా...అనాలోచిత నిర్ణయాలా ?...
పోలీసుశాఖలో పని ఒత్తిడి పెరగడంతోపాటు ఉన్నత అధికారుల ఆదేశాలు శిరసావహించాల్సివస్తూ పనిలో నిమగ్నమై తమకుటుంబాలకు సరిగ్గా సమయం కేటాయించకపోవడంతో పాటు పండుగలు శుభ, అశుభ కార్యాలకు వెళ్లలేక సమస్యలతో సతమతమవుతూ, కుంగిపోతూ ఉన్నతాధికారులకు తమ బాధలను విన్నవించుకోలేక కిందస్థాయి సిబ్బంది సతమతమవుతున్నారు. దీంతో కుటుంబసభ్యులకు సరైనన్యాయం చేయలేక అప్పగించిన పనులు చేసుకుంటూ మనోవేదన చెందుతున్నారు.
విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆఫిర్యాదుపై దర్యాప్తుచేసి చర్యలు తీసుకోవాల్సి ఉండగా పోలీసుల వ్యవస్థలో మాత్రం ఫిర్యాదు వచ్చిన వెంటనే ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని మెమోలు జారీచేస్తూ ఇంక్రిమెంట్లు, అదనపు ఆదాయంపై కోతలు పడుతుండటంతోపాటు విధులు సక్రమంగా నిర్వర్తించినా, పనిష్మెంట్లతో ఉన్నతాధికారులకింద పనిచేసే అధికారులు సిబ్బంది నిద్రలేని రాత్రులు గడుపుతూ కాలం గడుపుతున్నారు.
మరో పక్క బ్లూకోర్ట్, నైట్ బీట్లు, డే బీట్లు, 100కాల్‌ను అటెండ్ కావడం, పాయింట్ బెక్ చెకింగ్, సస్పెక్ట్ రౌడిషీట్స్, సైబర్‌క్రైమ్ అవగాహన, డ్రంక్ ఆండ్ డ్రైవ్ విధులు, బందోబస్తులు తదితరవిధులతో సమయాన్ని కేటాయించలేని పరిస్థితులు నెలకొనడంతో ఖాకీలలో పనిభారం పెరిగి మనోధైర్యం సన్న గిల్లుతుంది. దీంతో అవగాహన కల్పిస్తున్న అధికారులే ఆత్మధైర్యం సన్నగిల్లి అనాలోచిత నిర్ణయాలకు పాల్పడుతున్నారు. దీంతో ఆకుటుంబాలకు తీరని లోటుగా మారతున్నాయి.

-కుటుంబానికి దూరంగా..జీవనం భారంగా...
పోలీసు ఉద్యోగంలో చేరిన నాటినుంచి కుటుంబానికి దూరంగా ఉండవలసి వస్తుంది. విధినిర్వహణలో చాలాసేపు నిలబడి ఉండటంవల్ల అనారోగ్య సమస్యలకు గురవుతుండటంతో జీతంలో చాలావరకు ఆసుపత్రులకే పెట్టాల్సి వస్తుంది. పిల్లలచదువులకు జీతం సరిపోకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకతప్పడం లేదు. వయోభారంలో ఉన

స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్న అర్చకులు

భక్తి శ్రద్ధలతో లక్ష బిల్వార్చన

కొమురవెల్లి, డిసెంబరు 30, ప్రభాతవార్త :

కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం శ్రీమేడలాంభ, కేతాంబ సమేత శ్రీమల్లికార్జున స్వామివారి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయవర్గాలు భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమహా గణపతి పూజ, గౌరిపూజ, శివ పణ్యాహవాచనం, అఖండ దీపస్థాపన, శ్రీపంచాచార్య గురు కలశ స్థాపన, నవ గ్రహ వాస్తు సప్తమాతృకో ఏకాదశ రుద్రస్థాపన అపూర్వక ప్రధాన కలశస్థాపన పూర్వక శివయాగ మంటపస్థాపన నూతన ఉత్సవమూర్తులకు సంప్రోక్షన నిర్వహించారు. లక్ష బిల్వార్చక మహాహరిత, మంత్ర పుష్పం కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాలు వీరశైవ అగమోక్త ప్రకారంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగించేందుకు స్వామివారు అనుగ్రహించాలని కోరుతూ పూజలు నిర్వహించినట్లు అలయవర్గాలు తెలిపాయి. కల్యాణం మరుసటిరోజు లక్ష బిల్వార్చన పూజలను మల్లన్న ఆలయం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజల్లో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు. రానున్న సంక్రాంతి పర్వదినం అనంతరం వచ్చే మొదటి ఆదివారం పట్నం వారంతో తిరిగి జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గం

సిద్దిపేట రూరల్, డిసెంబరు 30, ప్రభాతవార్త : సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా పడిగే ప్రశాంత్‌ముదిరాజ్‌ను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పడిగే వంశీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పడిగే ప్రశాంత్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల హక్కుల సాధనలో తనవంతు కృషి చేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి పడిగే బాలకిషన్, రెడ్డి రాజు, రెడ్డి శ్రీనివాస్, సంతోష్, నవీన్, స్వామి, హరిదాస్, చిన్న వెంకటి, రాజయ్య, స్వామి, బాలమల్లు, రాజు, రాజేశం, శంకరయ్య పాల్గొన్నారు.

అబాకస్‌లో సత్తా చాటిన ఆదర్శ విద్యార్థులు

జ్ఞాపికలు,సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

కోహెడ, డిసెంబరు 30, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన జోనల్ స్థాయి అబాకస్ కాంపిటేషన్ పరీక్షలో సత్తాచాటారు. జోనల్ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపల్ యశోద శైలజ, కరస్పాండెంట్ యశోదఅంజయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. జూనియర్ విభాగం జోనల్‌స్థాయిలో ద్వితీయ స్థానం పొందిన నీల ప్రవీణ్ రాష్ట్ర స్థాయికి అర్హత సాధించినట్లు తెలిపారు. రానున్నరోజుల్లో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు అబాకస్ కాంపిటేషన్ పరీక్ష సంస్థ ఆధ్వర్యంలో జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. అబాకస్‌లో విద్యార్థులకు మెలకువలు నేర్పిన గణిత టీచర్లు ప్రియాంక, నమిత, దివ్యలను పాఠశాల సిబ్బంది అభినందించారు. అబాకస్ పోటీ పరీక్షలలో మరింత నైపుణ్యం పొందేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ వెంకటరాములు తదితరులు

మర్కుక్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పిఆర్‌టియుటిఎస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి వెంకట రాములు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఆదరాసుపల్లి శశిధర్‌శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశిధర్‌శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సిపిఎస్ రద్దుచేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు అందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రేబల్లి శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు రజిత, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కూవిరెడ్డి, నర్సింలు, షాబుద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి, గణేష్, జిల్లా కార్యదర్శి బాల కిషన్, మండల అసోసియేట్ అధ్యక్షుడు శ్రీను, నాయకులు వెంకట నర్సింహారెడ్డి, రమణారావు, కేశవరెడ్డి, రవీందర్‌నాయక్, మోతీరాం, మధు, కృష్ణ పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన ఉండాలి : ఎస్ఐ

చిన్నకోడూరు, డిసెంబరు 30, ప్రభతవార్త : పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. మండల పరిధిలోని రామునిపట్లలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రుగ్మతులను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామాలలో జరుగుతున్న మంచి చెడులను పోలీసుల దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బొల్లం కుమార్, బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, బిఆర్ఎస్‌నాయకులు గణేష్, పర్శ రాములు, ఆర్ఐ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ బాలకిషన్

జనవరి 10 నుంచి క్రీడాపోటీలు

గుమ్మడిదల, డిసెంబరు 30 ప్రభాతవార్త:

స్వామి వివేకానంద జయంతి రోజున విగ్రహావిష్కరణతోపాటు యువజన వారోత్సవాలను పురస్కరించుకొని గుమ్మడిదల ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానంలో ఓపెన్ టూ ఆల్ వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలను నిర్వహించనున్నామని, విజేతలకు భారీ నగదు బహుమతులు ప్రథమ స్థానం 50 వేలు, ద్వితీయం స్థానం 25 వేలు, తృతీయం స్థానం 15 వేలతో పాటు బహుమతులను కూడా అందజేయనున్నట్లు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్‌రెడ్డిలు ఆదివారం తెలిపారు. ఈ క్రీడోత్సవాలు 2025 జనవరి 10, 11, 12వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. జనవరి 12న ఆదివారం సాయంత్రం 7 గంటలకు స్వామి వివేకానంద నూతన విగ్రహ ప్రతిష్టాపన అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని సూచించారు. జట్లు జనవరి 8వ తేదీ సాయంత్రం లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా సూచించారు. 9న సాయంత్రం 4 గంటలకు డ్రా తీయడం జరుగుతుందన్నారు. ఉత్సాహవంతులు, క్రీడాకారులు ఈ సదవకాశాన్ని

సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న గోవర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి

సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాలీబాల్ రిజిస్ట్రేషన్ ఫీజు 1000 రూపాయలు అని, సంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.కృష్ణ 8019230338,9849109338, కబడ్డీ రిజిస్ట్రేషన్ ఫీజు 1000 రూపాయలు అని, ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి 9885229962 మొబైల్ నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా సూచించారు. క్రీడల నిర్వహణలో అనివార్య కారణాలవల్ల ఏమైనా అభ్యంతరాలు వచ్చినట్లయితే రెఫరీస్ బోర్డ్‌దే తుదినిర్ణయం అని, నిబంధనలను పాటిస్తూ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. వచ్చిన క్రీడాకారులకు భోజన వసతి ఉంటుందన్నారు. అభ్యంతరాలు ఉన్నట్లయితే క్రీడా నిర్వహణ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ గుమ్మడిదల ఉప సర్పంచ్ ముగులయ్య, మాజీ వార్డు సభ్యులు కె. రవీందర్ రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, చిమ్ముల దేవేందర్‌రెడ్డి, చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్, కె.విష్ణువర్ధన్‌రెడ్డి, ఆకుల సత్య నారాయణ, భాస్కర్‌రెడ్డి, చెన్నంశెట్టి సూర్య నారాయణ, సుధాకర్ రెడ్డి, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి లక్ష పుష్పార్చన చేస్తున్న దృశ్యం

శ్రీవిద్యాధరి క్షేత్రంలో మూల నక్షత్ర విశేష పూజలు

వర్గల్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో సోమవారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, లక్ష పుష్పార్చన, చండీ హోమం, ప్రత్యేక పూజలు, అలంకరణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రానికి భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా ఆలయ సముదాయంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతోపాటు మహా ప్రసాదం అందజేశారు. కాగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చే వేలాది మంది భక్తుల సౌకర్యాల కల్పనలో సిద్ధాంతి చంద్రశేఖరశర్మ నేతృత్వంలో ఆలయ కమిటీ నిమగ్నమైంది.

ఘనంగా కృష్ణానంద సరస్వతి స్వామి ఆరాధన ఉత్సవాలు

శ్రీశ్రీ కృష్ణానంద సరస్వతి స్వామి ఆరాధన ఉత్సవాల దృశ్యం

కొల్చారం, డిసెంబరు 30 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేట గ్రామశివారులోని శ్రీగురు మదనానందస్వామి ఆశ్రమంలో కృష్ణానంద సరస్వతీ స్వామి ఆరాధన ఉత్సవాలు మూడు రోజుల నుండి ఘనంగా కొనసాగాయి. చివరి రోజు సోమవారం ఆశ్రమ ప్రాంగణంలో ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో దర్భార్ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమ ప్రాంగణం శ్రీమాత్రే నమః.. శ్రీమాత్రే నమః నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా భక్తులు ఉద్దేశించి మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, నిత్యం దేవుడిని పూజిస్తే సత్సలితాలు కలుగుతాయని అన్నారు. అనంతరం భక్తులు మాధవానందస్వామి చేత ఆశీస్సులు తీసుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో స్వామి శిష్య బృందం, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

గజ్వేల్ టౌన్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): పట్టణంలోని పలువురు వృద్ధులకు సోమవారం నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమావాస్య రోజున ఏదైనా దానం చేస్తే పుణ్యం లభిస్తుందని అందులో భాగంగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు.

సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష

వెల్దుర్తి, డిసెంబరు 30 ప్రభాతవార్త: మండల పరిధిలోని కుకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో కుకునూరు, వెల్దుర్తి, మంగళపర్తి, బండపోసాన్‌పల్లి, మానెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షకు మండల విద్యాధికారి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పరీక్షను సోషల్ టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ నాగరాజు, కో-కన్వీనర్ విజయ్ భాస్కర్ రెడ్డిల సారథ్యంలో నిర్వహించారు. ప్రతిభ సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు, మెమెంటోలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కుకునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీతారాం, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభసాధించిన విద్యార్థులకు మెమెంటోలను అందజేస్తున్న ఎంఇవో యాదగిరి

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

స్వామి వారి పాలక మండలి ఏర్పాటు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి

కొమురవెల్లి, డిసెంబరు 30, ప్రభాతవార్త : శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం పాలకమండలి నియమించకపోవడం సిగ్గుచేటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. సోమవారం కొమురవెల్లి పార్టీ ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మల్లికార్జున స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ లేకుండా ఇంతవరకు కళ్యాణం జరగలేదని పాలకమండలిని నియమించకపోవడం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అవినీతి అక్రమాలు బయటపడతాయని భయంతోనే ఇంత వరకు చైర్మన్ నియమించలేదని కేవలం 8 మంది సభ్యులతో డైరెక్టర్లను నియమించారని ఇది కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అవివేకానికి నిదర్శనమని ఆరోపించారు. ఎంపిసైతం పట్టించుకోవడం లేదని ఆయన దృష్టిసారించాలన్నారు. ఇప్పటికైనా స్వామివారి పాలక మండలి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తాడూరు రవీందర్, బక్కిలి బాలకిషన్, సార్ల యాదయ్య, తాడూరు మల్లేశం, భరత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో కానుకుంట ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

క్రీడల్లో కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులు

గుమ్మడిదల, డిసెంబరు 30 ప్రభాతవార్త: హైదరాబాద్‌లో డిసెంబర్ 27 నుండి 30వ తేదీ వరకు జరిగిన ముఖ్యమంత్రి క్రీడోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం కోట్ల విజయ్‌భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి ఉమ్ క్రీడల్లో మండల పరిధిలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి రుచిత 33 కిలోల విభాగంలో, 24 కిలోల విభాగంలో రామ్‌చరణ్‌లు కాంస్య పతకాలను గెలిచుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకి ఆటలో మెలకువలు నేర్పించి, కిట్స్ బహూకరించిన మేధ్చల్ జిల్లా ఉమ్ క్రీడల ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు విజేతకుమారి శిక్షణను, విద్యార్థుల కృషిని, తల్లితండ్రుల ప్రోత్సాహాన్ని అభినందిస్తూ భవిష్యత్‌లో జాతీయస్థాయిలోనూ విజయాలు సాధించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

గజ్వేల్ టౌన్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): అమావాస్య అన్నప్రసాద వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్కు చౌరస్తా వద్ద సిద్ధి బిక్షపతి లక్ష్మినర్సమ్మ దంపతుల సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నాచారం ఆలయ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని అమావాస్య రోజున అన్నదానం, వస్త్రదానం, వస్తుదానం చేసినా పుణ్యం లభిస్తుందన్నారు. దాదాపు 5 సంవత్సరాల నుండి నిర్విరామంగా ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిద్ధి బిక్షపతి, సిద్ధి రామచంద్రం, నేతి శ్రీనివాస్, గోలి సంతోష్, అయిత సత్యనారాయణ, రుక్మయ్య, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రభాకర్, భద్రయ్య, కాశీనాథ్, దూబకుంట లక్ష్మణ్, గందె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నం వడ్డిస్తున్న గాడిపల్లి భాస్కర్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ములుగు, డిసెంబరు 30 (ప్రభాతవార్త):

ములుగు మండలం కొత్తూరు గ్రామ సమీపంలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం బీహార్ రాష్ట్రం పూర్ణియా జిల్లా, తానాకే నగర్‌కు చెందిన సిపుచన్‌కుమార్(22), అల్మానగర్, మాదేపు రచాహ, అలంనగర్‌కు చెందిన దిల్బర్‌కుమార్(28) ఐదు సంవత్సరాలుగా కొత్తూరు గ్రామ శివారులో గల నూజీవీడు సీడ్స్ కంపెనీలో కూలీపని చేస్తూ కంపెనీ క్వార్టర్స్‌లో ఉంటున్నారు. ఆదివారం సాయంత్రం సమీప గ్రామం కొత్తూరుకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో నూజీవీడు సీడ్స్ కంపెనీ రెండవ గేటు ఎదురుగా రోడ్డుపై అతివేగం వస్తున్న డిసిఎం బైకును ఢీకొనడంతో దిల్బర్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా సిపుచన్‌కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం మేడ్చల్‌లోని మెడినోవా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 12 గంటల సమయంలో మృతిచెందాడు. మృతుడి అన్న గోపికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అలాగే మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కోనాయిపల్లికి చెందిన పృథ్వీరాజ్(24) స్నేహితుడిని కలవడానికి ములుగు మండలం కొత్తూరు గ్రామానికి వెళ్లి ఇంటికి రాకపోవడంతో రాత్రి 10.40 గంటల సమయంలో అతని తమ్ముడు ఫోన్ చేయగా కొద్దిసేపట్లో బయలుదేరుతున్నానని చెప్పగా సోమవారం ఉదయం వరకు ఇంటికి రాలేదు. దీంతో సోమవారం ఉదయం 7 గంటలకు మరో సారి ఫోన్ చేయగా ఎవరో వ్యక్తి ఫోన్‌లో మాట్లాడుతూ దండుగూడెం-కొండాపూర్ గ్రామాల మధ్యగల మట్టి రోడ్డుపై రోడ్డు ప్రమాదం జరిగి చనిపోయి ఉన్నాడని తెలపగా వెంటనే కుటుంబసభ్యులు అక్కడికి వెళ్లి చూడగా పృథ్వీరాజ్ రోడ్డుపై విగత జీవిగా పడి ఉన్నాడని, తలకు తీవ్ర గాయాలై రక్తం కారిపోవడంతో చనిపోయాడని తెలిపారు.

కాగా ప్రమాద స్థలంలో బైక్ దూరంగా పడి ఉండడంతో అన్నను ఎవరో చంపివేశారనే అనుమానం కలుగు తుందని పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆక్రమ ఇళ్ల నిర్మాణాలను అడ్డుకున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

శిఖం భూమిలో అక్రమ నిర్మాణాలను ఆపండి

కొండపాక, డిసెంబరు 30, ప్రభాతవార్త : చెరువు శిఖం భూమిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇళ్లను కూల్చడానికి వెళ్లిన నీటి పారుదల శాఖ ఎఈ శ్రీనివాస్, ఆర్ఐ సత్యనారాయణ సోమవారం జెసిబితో వెళ్లగా నిర్మాణదారులు జెసిబికి అడ్డుగా నిలించారు. దీంతో అధికారులు కుకునూరుపల్లి పోలీసులను పిలిపించినా వారు వినిపించుకోలేదు. కాగా అక్రమ ఇళ్ల నిర్మాణదారులు మా ఇండ్లను కూల్చవద్దని కోరారు. అంతేకాకుండా నిర్మాణాలు చేపట్టమని, ఇప్పుడున్న స్థితిలోనే ఉంచుతామని వారు అధికారులకు హామీ ఇవ్వడంతో అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

బాలబ్రహ్మంకు ఘన సన్మానం

బాలబ్రహ్మచారిని సన్మానిస్తున్న దృశ్యం

కొండపాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమకమైన తిమ్మారెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ బాలబ్రహ్మచార్యులను కుకునూరుపల్లి మండల విశ్వకర్మ సంఘం కార్యాలయంలో సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు, అభినందించారు. మా ప్రాంతం సంఘ సభ్యునికి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించడం సంతోషంగా ఉందని, రాష్ట్ర సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సుదర్శనచారి, నరసింహాచారి, సంతోష్‌చారి, శ్రీనివాస్‌చారి, లక్ష్మణాచారి, రామదాసు, రాజు, శ్రీనివాస్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మిరుదొడ్డి, డిసెంబరు 30, ప్రభాతవార్త : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యాలయం సంస్థ ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతితోపాటు 6 నుంచి 9 తరగతుల్లో ఖాళీ సీట్ల ప్రవేశాల కోసం అర్హత పరీక్షను నిర్వహిస్తున్నట్లు అల్వాల గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ రఘునందన్‌రావు సోమవారం తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో 4వ తగరతి చదువుతున్న విద్యార్థులు పరీక్ష రాసేందుకు అర్హులన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు గడువు ఉందన్నారు. అంతర్జాలంలో రూ. వంద చెల్లించి హెచ్‌టిటిపి//టిజిసిఈటి.సిజిజి.జిఓవి.ఐఎన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్నవారికి ఫిబ్రవరి 23న ఉదమం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 21 నుంచి అంతర్జాలం ద్వారా దరఖాస్తు స్వీకరిసిస్తున్నట్లు వివరించారు.

బాధితుడికి ఎల్ఓసి అందజేత

సిద్దిపేట రూరల్, డిసెంబరు 30, ప్రభాతవార్త : సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన మంగలారపు చంద్రయ్య గుండెనొప్పి రావడంతో హైదారాబాద్ నిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. ఆసుపత్రిలో ఖర్చుల నిమిత్తం మాజీ సర్పంచ్ హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హరీష్‌రావు సిఎం సహాయనిధి నుంచి రూ.2.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఎల్ఓసిని మాజీ సర్పంచ్‌కు అందజేయగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న చంద్రయ్యకు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కొమురవెల్లి, డిసెంబరు 30, ప్రభాతవార్త : మండల కేంద్రంలో పేద కుటుంబానికి చెందిన బండకింది ఐలవ్వ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి 50 కిలోల బియ్యంతోపాటు రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఫౌండేషన్ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో బత్తిని యాదగిరి గౌడ్, దొడ్ల విష్ణుమూర్తిగౌడ్, తాళ్లపల్లి రాజుగౌడ్, శివలింగ రమేష్‌గౌడ్, బత్తిని శివయ్యగౌడ్, కొయ్యడ నరేష్‌గౌడ్, మాట్ల కిషన్ పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో పౌరహక్కుల దినోత్సవం

మర్కుక్, డిసెంబరు 30 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ఎర్రవల్లిలో పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆరీఫా మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రజలందరూ కలిసిమెలసి ఉండాలని తెలిపారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్‌రెడ్డి, కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల కష్టాలను తీర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్

కొండపాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త : సిఎం సహాయ నిధి పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్ అన్నారు. జిప్తినాచారంలో ముస్త్యాల పర

మండలంలో ఘనంగా పాలాల అమావాస్య

హద్నూర్‌లో వ్యవసాయపొలాల వద్ద సహపంక్తిభోజనాలు చేస్తున్న స్నేహితులు

న్యాల్‌కల్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లో సోమవారం పొలాల అమావాస్య పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పొలాల అమావాస్య పండగకు ప్రత్యేకంగా ప్రతి ఇంట్లో బజ్జి కూర, జొన్న రొట్టెలు, తీపిపదార్థాలు వండుకుని వ్యవసాయక్షేత్రాలకు చేరుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి పొలాలచుట్టూ హోలిహోలిగో సంగం పోలిగో అంటూ ప్రదక్షిణలు చేస్తూ పూజాకార్యక్రమాలు నిర్వహించడం పొలాల అమావాస్య ప్రత్యేకత. అమావాస్యను పురస్కరించుకుని తమ స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయక్షేత్రాల వద్ద సహపంక్తిభోజనాలు చేసి పండగను పసందుగా జరుపుకున్నారు.

పొలాల అమావాస్య వేడుకలు

నాగల్‌గిద్ద, డిసెంబరు 30, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయాగ్రామాల్లో సోమవారం పొలాల అమావాస్యను పురస్కరించుకుని వ్యవసాయ పొలాల వద్ద ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. వ్యవసాయపొలాల వద్ద కుటుంబసభ్యులు తమ సన్నిహితులు, బంధువులు, స్నేహితులతో కలిసి సహపంక్తిభోజనాలు చేసి, రోజును ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. ఇందులో భాగంగా సోమవారం మండలపరిధిలోని కారముంగి గ్రామంలో వ్యవసాయపొలాల వద్ద అమావాస్యపూజలు నిర్వహించి స్నేహితులతో కలిసి సహపంక్తిభోజనాలు చేశారు.

టేక్మాల్‌లో సోషల్ టాలెంట్ టెస్ట్

కాంపిటిషన్ గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తున్న దృశ్యం

టేక్మాల్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

టేక్మాల్‌మండల సోషల్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సోషల్ టాలెంట్‌టెస్ట్‌ను టేక్మాల్ జిల్లాపరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. విద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ టాలెంట్‌టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకాంపిటిషన్‌లో గెలుపొందినవారికి మండల విద్యాధికారి సుజాత చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఇంగ్లీష్‌మీడియంలో ప్రథమస్థానంలో వడ్ల అజయ్ కుమార్, ద్వితీయ, తృతీయస్థానాలలో ఎస్.వి.సాహితి, ఎస్.వి.శ్రీజలు నిలిచారు. అదేవిధంగా తెలుగుమీడియం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలలో సి.హెచ్.నిఖిత, మమ్మీ, కె.మౌనికలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ (టేక్మాల్), ఎస్.శ్రీనివాస్(ఎల్లుపెట్), బి.అశోక్ (కుసంగి) ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి

రామాయంపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:

రామాయంపేటపట్టణంలో సోమవారం మున్నూరుకాపు సంఘం మెదక్ జిల్లా 2025-26కు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దేమే యాదగిరి, జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరుకాపులు వ్యవసాయంపైన ఆధారపడి ఉన్నందున్న వారికి ప్రభుత్వం తరపున వచ్చే సహాయసహకారాలు అందజేయడానికి కృషిచేస్తామని తెలిపారు. రాజకీయ పదవులలో ఐక్యంగా ఉండి, మున్నూరుకాపులు ఎదుర్కొంటున్న సమస్యలను సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘసభ్యులు అల్లాడి నారాయణ, బీర రామచంద్రం, కర్ల వెంకటి, బాజ రామరాజు, నక్క సిద్దరాములు, నక్క శ్రీనివాస్, వీర ఆంజనేయులు, లాల నాగరాజు, బీర రాము, బోనగిరి శేఖర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాజీమంత్రి ఫరీదుద్దీన్ సేవలు ఎనలేనివి

-నివాళులు అర్పించిన మంత్రి, మాజీమంత్రి, ఎంపి

స్వర్గీయ ఫరీదుద్దీన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రి షబ్బీర్ అలీ, చంద్రశేఖర్

జహీరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

మాజీమంత్రి స్వర్గీయ మహ్మద్‌ఫరీదుద్దీన్ జహీరాబాద్ నియోజకవర్గానికి, తెలంగాణ రాష్ట్రానికి అందించిన సేవలను ఎనలేనివని మంత్రి షబ్బీర్ అలీ, మాజీమంత్రి డాక్టర్ చంద్రశేఖర్, ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్‌లు అన్నారు. సోమవారం మహ్మద్ ఫరీదుద్దీన్ మూడవ వర్ధంతిని పురస్కరించుకుని ఫరీదుద్దీన్ నివాసగృహంలో వర్ధంతివేడుకలను నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మహ్మద్ ఫరీదుద్దీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఫరీదుద్దీన్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మహ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు, మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన స్వయంభూ సిద్ధివినాయకుడు

-నేటి నుంచి జనవరి 4 వరకు 225వ జయంతి ఉత్సవాలు
-హాజరుకానున్న మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు



ఆలయంలో పూజలందుకుంటున్న స్వయంభువు సిద్ధివినాయకుడు

న్యాల్‌కల్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

గజనాథుని ఆలయాలు మండలంలో 3 గ్రామాల్లో స్వయంభువుగా (రేజింతల్, హద్నూర్, చీకూర్తి) కొలువుదీరి ఉన్నాడు. మండలపరిధిలోని రేజింతల్ గ్రామశివారులో 224సంవత్సరాల క్రితం స్వయంభువుగా ఉద్భవించిన శ్రీసిద్ధివినాయకుడికి 225వ జయంతి ఉత్సవాలను ఈనెల 31 నుంచి జనవరి 4వ తారీఖు వరకు నిర్వహించేందుకు ఆలయ కమిటీ బాధ్యులు సన్నద్ధమయ్యారు. శ్రీపరమ హంస పరివ్రాజకాచార్య జగద్గురు శ్రీశంకరాచార్య కంచి కామకోటిపీఠం అధీనంలో కొనసాగుతున్న శ్రీ సిద్ధివినాయక ఆలయానికి పలుప్రత్యేకతలున్నాయి. ఆలయంలోని విగ్రహం దక్షిణముఖానికి ఉండటం ఒక ప్రత్యేకత. అయితే విగ్రహానికి చందన లేపనం చేయడం మరోప్రత్యేకతగా చెప్పవచ్చు. ఆలయానికి కులమతాలకు అతీతంగా అందరు చేరుకుని దర్శనం చేసుకోవడం ఇక్కడ మరో విశేషం. ఆలయంలోని విగ్రహ పరిమాణం పెరుగుతోందని భక్తులు, అర్చకులు అంటున్నారు. గతంలో విగ్రహానికి చేయించిన కిరీటం ప్రస్తుతం సరిపోకపోవడమే ఇందుకు కారణమనవచ్చు.

ఆలయంలో విగ్రహం ఉద్భవించిన తీరు...

ఆలయంలో విగ్రహం ఉద్భవించిన తీరును మరాఠి గ్రంథం 'లఘుభక్తివిజయ' ఆధారంగా పరిశీలిస్తే, కర్ణాటకలోని చింతల్‌గిరి గ్రామానికి చెందిన శ్రీవేంకటేశ్వరజ్యోషి గణపతి, వేంకటేశ్వరుని ఉపాసకులు. ప్రతి ఏడాది ఏడుకొండలపై పద్మావతి సమేతంగా కొలువుదీరిన శ్రీనివాసుని దర్శించుకునేందుకు పాదయాత్రను చేసుకుని దర్శించుకునేవారు. పూజలకు ప్రసన్నుడైన వినాయకుడు భూమిని చీల్చుకుని చిన్నరూపంలో స్వయంభూవుగా ఉద్భవించాడు. నాటి నుంచి అక్కడే పూజలందుకుంటూ దినదినాభివృద్ధి అన్నట్లుగా విగ్రహపరిమాణం పెరుగుతూవస్తోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయాభివృద్ధికి ప్రత్యేంగా నిధులు మంజూరు చేయగా పలు అభివృద్ధి పనులు నిర్వహించారు. భక్తుల సహకారంతో ఆలయ గర్భగుడి, ద్వారాలను బంగారు పూతతో తయారు చేశారు.

-జయంతి కార్యక్రమం వివరాలు...

డిసెంబరు 31తేదీ నుంచి జనవరి 4వ తారీఖు వరకు ఆలయంలో 225వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కొనసాగే పూజాకార్యక్రమ వివరాలు.. డిసెంబరు 31న ఉదయం 10గంటల నుంచి గంటల వేదఘోషం, దీపప్రజ్వలనం, ధ్వజారోహణం, స్వస్తి పుణ్యాహవచనం, స్వామివారికి అభిషేకం, లక్షపుష్పార్చన మంటపారాధన, దేవతా ఆవాహనం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయకమిటీ బాధ్యులు, ఆలయ అర్చకులు మోహన్‌రావుజ్యోషి, ప్రకాశ్, వినోద్, వెంకటేశ్వర మహారాజ్‌లు తెలిపారు. జనవరి 1,2 తారీఖులలో ఉదయం 9గంటల నుంచి శ్రీసిద్ధి వినాయకస్వామికి అభిషేకం, గణపతి హోమాలు, శతచండీ హోమాలు, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయకమిటీ బాధ్యులు, ఆలయ అర్చకులు మోహన్‌రావుజ్యోషి, ప్రకాశ్, వినోద్, వెంకటేశ్వర మహారాజ్‌లు తెలిపారు. జనవరి 3న ఉదయం స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, 221 ఆవర్తన గణపతి అథర్వశీర్ష పురస్సర విశేష ఫలపంచామృత అభిషేకం, గణపతిహోమములు, శతచండీహోమములు, హోమసమాప్తి, మధ్యాహ్నం 2.21నిమిషాలకు మహాపూర్ణాహుతి, మహానైవేద్యం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. జనవరి 4వ తేదీ ఉదయం స్వామివారికి అభిషేకం, ఉదయం 9గంటలకు శ్రీసిద్ధిబుద్ధిసమేత సిద్ధి వినాయకస్వామివారికి సామూహిక కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 12గంటలకు మహామంగళ హారతి పూజాకార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ముగిస్తామని ఆలయకమిటీ అధ్యక్షులు అశోక్ రేజింతల్, కార్యదర్శి అల్లాడి నర్సింలు, ఆలయ అర్చకులు మోహన్‌రావు, వినోద్, ప్రకాశ్, వెంకటేశ్ జ్యోషిలు పేర్కొన్నారు.

31రాత్రికి హద్దు మీరితే కఠినచర్యలు తప్పవు

-మండల ప్రజలను హెచ్చరించిన ఎస్ఐ వెంకట్‌రెడ్డి

సిర్గాపూర్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

2024 సంవత్సరం ఆఖరి రోజైన డిసెంబరు 31రాత్రి ఎవరైనా మద్యం సేవించి హద్దుమీరి ప్రవర్తిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఎస్ఐ వెంకట్‌రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లోని పాఠశాలల్లో, ప్రార్థనమందిరాల్లో, ప్రభుత్వకార్యాలయాల్లో, బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై మద్యంసేవించి అల్లరిచేసినా, రోడ్లపై కేక్‌లు కట్‌చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా చర్యలు తప్పవన్నారు. రాత్రికి మండలంలో 4ప్రాంతాల్లో డంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ నిర్వహిస్తామని, మద్యం తాగి వాహనాలు తోలినా, చర్యలు తప్పవని, వాహనాలు సీజ్ చేయడంతో పాటు వాహనచోదకుడిపై కేసు నమోదు చేస్తామన్నారు.

దాడికి పాల్పడ్డ మహిళపై చర్యలు చేపట్టాలి

వినతిపత్రం ఇవ్వడానికి తాసీల్దార్ కార్యాలయానికి వచ్చిన కెసిఆర్‌కాలనీ మహిళలు

రామాయంపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:

రామాయంపేటపట్టణంలోని కెసిఆర్‌కాలనీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలోని ఓ మహిళ కొంతమందిమహిళలపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడుతుందని ఆమహిళపై సంబంధిత పోలీసులు, తహసీల్దార్‌లు చర్యలు తీసుకోవాలని కాలనీమహిళలు పేర్కొన్నారు. సోమవారం కాలనీమహిళలు సిఐటియు నాయకురాలు బాలమణి నేతృత్వంలో తహసీల్దార్ రజనీకుమారి, ఎస్ఐ బాలరాజులకు ఫిర్యాదుచేశారు. అనంతరం బాలమణి మాట్లాడుతూ గత సంవత్సరకాలంగా కాలనీలోని 15ఎఫ్ బ్లాక్‌కుచెందిన రంగమణి అనేమహిళ తరచూ బ్లాక్‌లోని ఆరుగురుమహిళలపై గొడవ పెట్టుకుంటు, కర్రలతో దాడులకు దిగుతుందని, ఇదేంటని అడిగితే తన ఇష్టారీతిగా మాట్లాడడమే కాకుండా పలు ఇళ్లధ్వంసానికి కూడా పాల్పడిందని అన్నారు. ఈవిషయమై దాడులకు దిగుతున్న మహిళ రంగమణిపై పోలీస్, రెవెన్యూశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు లద్ద నర్సింహులు, వెంకటయ్య, ఇమ్రాన్, శ్రీనివాస్, ఎల్లాగౌడ్, మల్లేశం, రాజు, మహిళలు సావిత్రి, సుభాషిణి, లావణ్య, మణెమ్మ తదితరులు ఉన్నారు.

ప్రజాసమస్యల పరిషారానికే ప్రజావాణి...

రామాయంపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని తలపెట్టిందని రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారి పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల, పట్టణంలోని ప్రజల సమస్యల వినతులను స్వీకరించారు. మండలవాసులు ఏసమస్యకైనా నేరుగా ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో తమసమస్యలను ఇవాలన్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సమగ్రవంతంగా పరిశీలించి వాటికి పరిష్కారం చేస్తామన్నారు. ఈప్రజావాణిలో సిబ్బంది, ఆర్ఐ గౌస్, బాబు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

నాగల్‌గిద్ద, డిసెంబరు 30, ప్రభాతవార్త:

జనవరి 31రాత్రికి రాబోయే నూతనసంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ బి.సాయిలు తెలిపారు. సోమవారం ఎస్ఐ సాయిలు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మద్యంసేవించి వాహనాలు నడిపితే, రోడ్లపై అల్లర్లుచేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లకు బైకులు ఇస్తే వాహన యజమానులపై, తల్లిదండ్రులకు చర్యలు తప్పవని హెచ్చరించారు.

పార్క్‌లో పనులను పరిశీలించిన కార్పొరేటర్

ముగింపుదశలో ఉన్న బాలవిహార్‌పార్క్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త:

రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్‌నగర్‌కాలనీ సండేమార్కెట్‌లో ఉన్న బాల మిహర్‌పార్క్‌లో కొనసాగుతున్న పార్క్‌పనులను కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ ఇంజనీరింగ్ ఏఈ ఫైజెన్, విద్యుత్ డీఈ లక్ష్మీప్రియలతో కలసి సోమవారం పరిశీలించారు. పార్క్‌లో గాజెబో కట్టడం పూర్తి అయిందని, బాజెబో చుట్టూ గ్రానైట్, పైన రూఫ్‌టైల్స్ వేసి పార్కు ముఖద్వారంలో నూతన గేట్, రివాల్వింగ్ గేట్, పార్క్ కమాన్, గాంధీవిగ్రహం చుట్టూ స్టీల్ గ్రిల్, స్టెప్స్, ప్లే ఆపరేటర్స్ స్థలంలో చుట్టూ గ్రానైట్, సాండ్ ఫ్లరగా పూర్తి చేసి హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కి అందజేస్తే గ్రీనరీ ప్రారంభం అవుతుందని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. విద్యుత్‌శాఖ అధికారులతో పార్క్ చుట్టూ మోడల్‌లైటింగ్ వేయడానికి నూతన ప్రతిపాదనలు చేయాలని, నిధులు మంజూరయ్యేలా చూస్తామని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. చెత్తను జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో దగ్గరుండి కార్పొరేటర్ తొలగింప చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కావలి నగేష్, ఐలాపూర్ ఐలేష్, ఎల్వర్తి మల్లేశం, శాంతమ్మ, సిఎం మల్లేష్, సుంకుస్వామి, రఫీ, బైకన్ నవీన్ యాదవ్, రవి, నాగభూషణం, బికె శ్రీనివాస్, రమేష్, ఎర్ర హన్మంతు, వీరేశం, అశ్విని, విజయలక్ష్మి, ఈర్ల మహేష్, ఖాజా పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

హెడ్‌కానిస్టేబుల్ సాయికుమార్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

నర్సాపూర్ పట్టణంలోని పెద్దమ్మ కాలనీకి చెందిన హెడ్‌కానిస్టేబుల్ సాయికుమార్ మనస్తాపంతో ఆదివారం కొల్చారం పోలీస్‌స్టేషన్‌లో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన పాఠకులకు విదితమే. ఈమేరకు సోమవారం సాయికుమార్ అంత్యక్రియలు నిర్వహించగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మృతిచెందిన సాయికుమార్ అంత్యక్రియలకు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన పార్థివదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి ఓదార్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి హెడ్‌కానిస్టేబుల్ సాయికుమార్ మృతిపట్ల తమప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే సునీతారెడ్డితో పాటు నర్సాపూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ నయీముద్దీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యంగౌడ్, నాయకులు సూరారం నరసింహులు, చౌటి జగదీష్, పనసరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు సునీత బాల్‌రెడ్డి, పంబల్ల రామచందర్, పంబల్ల బిక్షపతి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులున్నారు.

కేతకి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

కేతకి ఆలయంలో ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

ఝరాసంగం, డిసెంబరు 30, ప్రభాతవార్త:

మండలకేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని అమావాస్యను పురస్కరించుకుని సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలుచేసి పార్వతీదేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందచేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచ్‌నూర్ వెంకటేశం, మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, మాజీ మండలాధ్యక్షులు సంగమేశ్వర్, ఆలయకమిటీ మాజీ చైర్మన్‌లు వెంకటేశంగుప్తా, నరసింహాగౌడ్, నాయకులు ఎజాజ్ బాబా, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు, ఆలయ ఈఓ శివరుద్రప్ప, ఆలయ అర్చకులు, రికార్డ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలి

కల్హేర్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కల్హేర్ ఎస్.ఐ. వెంకటేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డిసెంబరు 31వ తేది వేడుకల ముందస్తు చర్యల్లో భాగంగా రాత్రి ఎలాంటి ఇబ్బందికర సంఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా వేడుకలను జరుపుకోవాలని ప్రధానకూడళ్లలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిజె సౌండ్ బాక్సులకు అనుమతిలేదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులు తమపిల్లలను రాత్రివేళ వేడుకలకోసం బయటకు పంపించి ఇబ్బందులు పడొద్దని, బహిరంగ ప్రదేశాల్లో కాకుండా ప్రజలు కుటుంబసమేతంగా తమ నివాసాల్లోనే నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఎస్.ఐ. వెంకటేష్ తెలిపారు.

సామాజికస్పృహ ఉన్న వ్యక్తిని శాసనమండలికి పంపించాలి

మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఆశావహ అభ్యర్థి రాజు

రామాయంపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:

తెలంగాణ విద్యావిధానంలో మార్పులు తేవాలంటే విద్యావేత్తతోనే సాధ్యమని, సామాజికస్పృహ ఉన్న వ్యక్తికి మొదటిప్రాధాన్యత (1) ఓటు వేసి భారీమెజారిటీతో గెలిపించి శాసనమండలికి పంపించి కొత్త రాజకీయానికి తెరతీయాలని భారత రాష్ట్ర సమితి పార్టీ (బిఆర్ఎస్) ఆశావహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. సోమవారం మెదక్ జిల్లా రామాయంపేట, నిజాంపేటమండలాలలో విస్తృతస్థాయి ప్రచారం నిర్వహించి, మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే దంపతుల విగ్రహాల ఫౌండర్ చైర్మెన్ పోచమ్మల అశ్విని-శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో పూలే దంపతులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో రాజుని సన్మానించారు. అనంతరం ప్రజాసంఘాలు, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధరంగాలకు చెందిన ప్రముఖులతో ఆయన ముచ్చటించారు. అనంతరం రాజు మాట్లాడుతూ సిద్ధిపేట, మెదక్, కరీంనగర్ జిల్లాలలో ఉండే ప్రతి పట్టభద్రుడు మంచి, నిజాయతీగల సామాజికస్పృహ ఉన్నవారిని ఎన్నుకొని శాసనమండలికి పంపాలని పిలుపునిచ్చారు. భారత మాజీప్రధాని, భారతరత్న పివి నరసింహారావు, తెలంగాణ రాష్ట్ర మాజీముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులు తనకు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సామాజిక నిపుణులు బెస్త రవి, రెడ్డమైన నరేష్, పుట్టి శ్రీనివాస్, చింతల శేఖర్, పిట్ల శ్రీశైలం, గ్రాడ్యుయేట్స్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేకపూజలు

నర్సాపూర్ డిసెంబరు 30, ప్రభాతవార్త:

నర్సాపూర్ బస్టాండ్ హనుమాన్ ఆలయంలో సోమవారం శ్రీప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేకపూజలు చేసిన అనంతరం సోమవతి అమావాస్యను పురస్కరించుకొని అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అన్నదాతలు శ్రీలక్ష్మీవెంకటరమణ క్లాత్స్ స్టోర్స్ యజమాని దంపతులు ఉసిరికపల్లి స్వప్న వెంకటేష్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు, ప్రజలు అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు కుమ్మరి సంజీవ్, కుమ్మరి జ్ఞానేశ్వర్, పాముల రమేశ్, సదానందం, గొల్ల సత్తయ్యయాదవ్, హన్మంతు, గోపాల్, నర్సింలు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ వాసికి యంజియు డాక్టరేట్ అవార్డు

నర్సాపూర్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

నర్సాపూర్‌మండల పరిధిలోని నాగులపల్లి గ్రామానికి చెందిన గడ్డం ప్రభాకర్‌కు యంజియు డాక్టరేట్ అవార్డు లభించింది. ఈమేరకు గడ్డం ప్రభాకర్ నర్సాపూర్ సమీపంలోని బివిరాజు ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ గడ్డం ప్రభాకర్ నల్గొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్రవిభాగంలో అధ్యాపకులు డాక్టర్ దోమల రమేష్ పర్యవేక్షణలో సింథసిస్, బయోలాజికల్ యాక్టివిటీ, అండ్ డాకింగ్ స్టడీ ఆఫ్ ఆక్సా డయోజోలిల్, పైరజైన్ పిరిడిన్ అండ్ ఆరైల్ డెరివేటివ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గానూ డిసెంబర్ 28న హైద్రాబాద్‌లో యంజియు డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈపరిశోధనలో వచ్చిన ఉత్పన్నాలు మంచి యాంటీక్యాన్సర్, యాంటీఫంగల్ గుణాలను కలిగి ఉన్నాయి. ఈమేరకు మారుమూల గ్రామంలోని వ్యక్తి గడ్డం ప్రభాకర్‌కు యంజియు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులు, హెచ్ఓడిలు, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

నేటి నుంచి శ్రీ అఖండహరినామ సప్త

సిర్గాపూర్, డిసెంబరు 30, ప్రభాతవార్త:

ఈనెల 31వ తారీఖు నుంచి జనవరి 7వ తేదీ వరకు శ్రీ సంతు తుకారం మహారాజ్ జన్మస్థలమైన మహారాష్ట్రలోని దేహుబండార డోంగ్రాలో మండ లకేంద్రమైన సిర్గాపూర్‌లోని అంతర్గామ పీఠాధిపతి శ్రీకరణ్ గజేంద్రభారతి మహారాజ్ ఆధ్వర్యంలో శ్రీఅఖండహరినామ సప్త కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీకరణ్‌భారతిమహారాజ్ ట్రస్ట్ నిర్వాహకులు పేర్కొన్నారు. సప్తకార్యక్రమాల్లో కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణలోని శ్రీకరణ్ గజేంద్రభారతి శిష్యమండలి పాల్గొంటారన్నారు. కార్యక్రమాల్లో భాగంగా వారం రోజులపాటు నిత్యం కీర్తన కార్యక్రమంతో పాటు ఆధ్యాత్మిక ప్రవచనాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని ట్రస్ట్ బాధ్యులు వివరించారు. కార్యక్రమాల్లో శ్రీకరణ్ గజేంద్రభారతి మహారాజ్, ఆనంద్ మహారాజ్, అవదూత్ మహారాజ్, జ్ఞానేశ్వర్ మహారాజ్ పాల్గొంటారన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రమాదానికి గురైన కారు

హత్నూర, డిసెంబరు 30: ప్రభాతవార్త:

హత్నూర పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుర్కలఖానాపూర్ గ్రామపరిధిలో జరిగిన రోడ్డుప్రమాదంలో పలువురికి గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు. సంగారెడ